## ఇసుక మేటలు తొలగింపు ఇంకెన్నాళ్లు..?



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 21 ఏప్రిల్, 2025 | పేజీలు : 06





వివరాలు మెయిన్‌లో...

## మావోయిస్టులను శాంతి
# చర్చలకు పిలవాలి

మతం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి కుట్ర

వక్ఫ్‌బోర్డు అంశాన్ని బరితెగించి బలవంతంగా అమలు

తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ ఆటలు సాగవు

కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలపై అడిగే హక్కు సిపిఐకే ఉంది

ఆర్టీసీ,సింగరేణి, జెన్‌కో సంస్థలను ప్రైవేట్‌పరం చేయనివ్వం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

వివరాలు మెయిన్‌లో ...



## గంజాయి మత్తులో
# యువత..!

నిద్ర మత్తులో పోలీసులు..తనిఖీలు నామ మాత్రమే..!

మత్తులో ప్రాణాలు తీసుకుంటున్న యువత...

7

## మహిళల స్వయం ఉపాధికి
# కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత



**మహిళల స్వయం ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుంది**

**- స్కూల్ డ్రెస్సుల తయారీని మహిళా సంఘాలకే అప్పగించాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్ :** స్కూల్ డ్రెస్ ల తయారీ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విచారం నారా అన్నారు. ఆదివారం రోజున ఎలిగేడు మండలం దూళికట్టలో ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి కుట్టు & స్కూల్ డ్రెస్ ల టైలరింగ్ కేంద్రాన్ని ఆదివారం రోజున స్థానిక నాయకులతో, మహిళలతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే స్కూల్ డ్రెస్ లను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలం మరిన్ని పథకాలను ప్రవేశపెడతామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు నడిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## బిర్యానీ పేరుతో
# ఊరించే ఉచ్చు!

**కుళ్లిన మాంసం, కాగిన నూనె..**
**కడుపు నింపేది కాదు.. కడతేర్చేది!**
**ప్రతి వీధిలో విషపు కూడు..**
**పట్టించుకునే నాథులే లేరు..?**



ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : మంచిర్యాల జిల్లాలో ఆహార భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పట్టణంలోని ఊరూపేరూ లేని బిర్యానీ బండ్లు, ప్రతి గల్లీలో వెలిసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. కార్పొరేషన్‌గా మారినా, ఆహార భద్రత విషయంలో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజారోగ్యం పాతాళానికి దిగజారుతోంది.

ప్రతి వీధిలో విషపు కూడు..!

మంచిర్యాల పట్టణంలో బిర్యానీ సెంటర్లు ఇప్పుడు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఎక్కడ చూసినా ఒక బిర్యానీ బండి.. ఒక ఫాస్ట్ ఫుడ్ కొట్టు దర్శనమిస్తోంది. వీటికి ఎలాంటి అనుమతులు ఉన్నాయో తెలియదు.. పరిశుభ్రత సంగతి దేవుడెరుగు. కానీ ప్రజల ఆరోగ్యాన్ని మాత్రం యథేచ్ఛగా బలి తీసుకుంటున్నాయి. నాణ్యతను పట్టించుకునే నాథుడే లేడు. కల్తీ ఆహార పదార్థాల దందా యథేచ్ఛగా సాగుతోంది. రోజుల తరబడి నిల్వ ఉంచిన కుళ్లిన మాంసాన్ని, మళ్లీమళ్లీ వేడిచేసిన నూనెను, కల్తీ మసాలాలను కలిపి బిర్యానీ పేరుతో అమ్ముతున్నారు. దుర్వాసన రాకుండా టన్నుల కొద్దీ రసాయనాలు వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ నాణ్యత లేని పదార్థాలు వినియోగిస్తున్నారు. ఇటీవల మంచిర్యాలలోని ఓ ప్రముఖ హోటల్‌లో సాంబారులో ఎలుక, ఇడ్లీలో బొద్దింక కనిపించడం చూస్తే.. ఆహార కేంద్రాల్లో ఎంతటి దారుణమైన పరిశుభ్రత నెలకొందో అర్థం చేసుకోవచ్చు. ఇది ఆ ఒక్క హోటల్ కథ కాదు.. చాలా చోట్ల ఇదే పరిస్థితి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల సంగతి చెప్పనక్కర్లేదు. తరువాయి 4లో

## నిరుపేదలకు సిఎంఆర్ఎఫ్ వరం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే సిఎంఆర్ఎఫ్ వరమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగారావు అన్నారు. ఈ మేరకు మండల వ్యాప్తం గా వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయంలో పంపిణీ చేశారు.నిరుపేదల కోసం కాంగ్రెస్ అహర్నిశలు పనిచేస్తుందన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చొప్పదండి :** లక్ష్మిట్టిపేట మండలం దొనకొండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందగా అనాథగా మారిన వారి కూతరుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, కట్ట కోల లక్ష్మణ్, బందారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కేడీసిసి డైరెక్టర్ అల్లం గోవర్ధన్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వారి వెంట మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొద్ద బాలాజీ, అల్లం కుమార స్వామి,మద్దెల రాజయ్య, వినీత్, జక్కుల సాయి, ప్రసాద్, సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ట్రస్ట్ చైర్మన్



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన నరోజు సత్యనారాయణ వనమాల కుమార్తె వికిత అఖిల్ కుమార్ ఇటీవలే వివాహం జరుగగా వారి ఇంటికి వెళ్ళి నూతన వధూవరులను దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లెలో ఆదివారం చలివేంద్రాన్ని ఇదే గ్రామానికి చెందిన బోనగిరి జ్యోతి శ్రీనివాసుల సౌజన్యంతో ఏర్పాటు చేశారు. బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి మాట్లాడుతూ బాలవికాస చేస్తున్న సేవలను అభినందించారు. బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, తాజా మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవిలు మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బంటు శిరీష, కొలకాని రజిత, మేడిపల్లి రాజేశ్వరి, రేండ్ల హేమలత, పూరెల్ల లావణ్య, జమున, గుమ్మడి సుభద్ర, పర్వత అక్షిత, బోనగిరి ప్రశాంత్, రాకేష్, రేండ్ల రాకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి, గడ్డివానిపల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇల్లందకుంట ఏపిఎం రమాదేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మర్రివానిపల్లి అరుణోదయ గ్రామ సంఘం, గడ్డివానిపల్లి వీరాంజనేయ గ్రామ సంఘం, అంజలి గ్రామ సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, సన్న వడ్లకు బోనస్ సైతం ఇస్తుందని తెలిపారు. పంట కోసిన తర్వాత ఆరబెట్టి తాలు లేకుండా ఐకెపి కేంద్రానికి తీసుకువచ్చి ధాన్యానికి మద్దతు ధర పొందాలని కోరారు. పిఏసిఎస్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, డైరెక్టర్ వేముల జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్లెం రాజిరెడ్డి, సంఘం అధ్యక్షురాలు శ్రీలత, అనూష, మమత, వివోఏలు సరోజన, అరుణ, సుజాత, సిసిలు జనార్దన్, రమేష్, సుమలత తదితరులున్నారు.

## సరస్వతీ శిశుమందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1999–2000 విద్యాసంవత్స రంలో 10వ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాల అనంతరం అదే పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఒకరినొకరు తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ ఆచార్యులైన కే.శే.కనబోయిన కొమురయ్య, జూ పాక రవీంద్రచారి, పలకల రమేష్‌రెడ్డిలు తమ మధ్యలో లేకపోవడం ఎంతో బాధగా ఉందని నివాళులర్పించారు. పాఠశాలను మరువకుండా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. పాఠశాలలో చదువు చెప్పిన ఆచార్య లను ఘనంగా సన్మానించారు. సరస్వతీ విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్ల రాజమౌళి, పాఠశాల సమితి అధ్యక్షుడు ఆవాల రాజిరెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, పూర్వ ఆచార్యులు బుర్ర శివయ్య, చెరుకు సోమయ్య, డింగరి రవికుమార్, ఆకినపల్లి వీరప్రసాద్ తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మున్నూరు కాపు సంఘం కుల పెద్దలు హైదరాబాదులోని మున్నూరు కాపు సంఘం కార్యాలయం లో రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్‌ను ఆత్మీయ సత్కారం చేసారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు కుల సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య,ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు ,అధికార ప్రతినిధి, ఉపాధ్యక్షులు పెంట రాజేష్,ఉపాధ్యక్షులు ఇసంపెల్లి వెంకన్న ,ఆర్గనైజింగ్ సెక్రటరీ కస్తూరి విశాల్‌తో పాటు కుల సంఘం నాయకులు ప్రసాద్, వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు తాగునీటి సీసాలు పంపిణీ



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారకంగా స్థానిక నాయకుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక పారిశుద్ధ్య కార్మికులకు తాగునీటి సీసాలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఆదివారం పంపిణీ చేశారు. వేసవి కాలంలో పనిచేసే చోట తాగునీటికి ఇబ్బంది పడకూడదని కార్మికులకు తాగునీటి సీసాలను అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి



**ప్రజాపక్షం/గంగాధర:** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంగాధర మండలం చెర్లపల్లి(ఆర్) గ్రామానికి చెందిన గుడిసె తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం శని వారం నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. గత కొంత కాలంగా సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, సంఘాన్ని బలోపేతం చేయడానికి చేసిన కృషిని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడిసె తిరుపతి మాట్లాడుతూ శక్తివంచన లేకుండా సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల కాంతం, జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్, సీనియర్ నాయకులు సుద్దాల లక్ష్మణ్, రోమాల రమేష్, గజ్జల ఆనందరావు, వివిధ మండలాల దళిత సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అద్దకానికి బయలుదేరి ముత్యంపేట పెద్దమ్మ తల్లి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి నిర్వహించే పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం పెద్దమ్మ తల్లి అద్దకానికి మెట్‌పల్లిలో పుట్టింటికి బయలుదేరింది. ఈ సందర్భంగా ముత్యంపేటలోని పెద్దమ్మ తల్లి ఆలయం నుంచి అమ్మవారిని పోతరాజుల ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపుగా తరలించగా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేలాది సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకుని కాలినడకన అమ్మవారితో మెట్‌పల్లి వరకు మండుటెండను సైతం లెక్కచేయకుండా నృత్యాలు , విన్యాసాలతో అమ్మవారిని సాగనంపారు. వచ్చే నెల ఒకటో తేదీన అద్దకం అనంతరం గ్రామానికి చేరుకుని నాలుగో తారీఖున ఆలయంలో ప్రతిష్ఠించి జాతర ఉత్సవాలను అట్టహాసంగా జరుపు న్నారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా 'సిఎంఆర్ఎఫ్'

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులు పంపిణీ ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 40 మంది లబ్దిదారులకు 14.25 లక్షల విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను జువ్వాడి నర్సింగరావు పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగాధర్, మాజీ ఎంపిపి నేరెళ్ల దేవేందర్, బండి రాజేష్, మాజీ సర్పంచ్ గంగాధర్, రావుల గణేష్, నల్ల రమేష్, బూస రాజేశ్వర్, నల్ల రామరాజు, భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా మాజీమంత్రి ఈశ్వర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల ధర్మపురి పట్టణంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను ఆదివారం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా ని ర్వహించారు. శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవస్థా నంలోని ప్రధానాలయం శ్రీయోగానంద స్వామి వారి ఆలయం తో పాటు అన్ని అనుబంధ ఆలయాలలో మాజీ మంత్రి ఈశ్వర్ పేరిట ప్రత్యేక అర్చనలు జరిపించారు. అనంత రం స్థానిక నందిచౌక్ వద్ద బారీ కేక్ కోసం మిఠాయిలు పంచిపెట్టారు. డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి శేఖర్, ఆకుల రాజేష్, నాయకులు సంగి శేఖర్, స్తంభం కాడి మహేష్, జెట్టి రాజన్న, రాజేష్, రాజేందర్, నర్స య్య, రవి, అశోక్, యూనస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బకాయిలు గత 4 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకేసారి విడుదలచేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయకపోవడం సరికాదని, వెంటనే స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం ఒకేసారి విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు బండారి చందుగౌడ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద దాదాపు రూ.10,000 కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, 2021 నుంచి 2025 విద్యాసంవత్సరాలకు సంబంధించిన ఫీజు బకాయిలు గత ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని, విద్యాసంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే ధ్రువపత్రాలు ఇస్తామంటూ చెపుతున్నాయని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టే పరిస్థితి ఉన్నదని, గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని, ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు మూడేళ్లుగా రీయింబర్స్‌మెంట్ కింద చెల్లింపులు చేయకుండా కెసిఆర్ నిర్లక్ష్యం చేస్తే ఎన్నికల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బిఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని, కాంగ్రెస్ కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై దాటవేస్తూ పాతవి, కొత్తవి అంటూ మాట్లాడటం సరికాదని, పాతవాటికి సంబంధించి చర్చిద్దామని వాటిని వన్ టైం సెటిల్మెంట్ చేసుకోవాలని సిఎం మాట్లాడడం సరికాదని వన్ టైం సెటిల్మెంట్ అంటే కొంతమంది విద్యార్థులకే మేలు జరుగుతుందని మిగతా విద్యార్థుల డబ్బులు ఎవరు చెల్లిస్తారని, ఎన్నికల్లో గెలిచాక వెంటనే మొత్తం నిధులు విడుదల చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకటేసారి విడుదల చేయాలని, లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.



## రాజన్నను దర్శించుకున్న ఆది శ్రీనివాస్ దంపతులు

**ప్రజాపక్షం/వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు పెళ్ళి రోజు పురస్కరించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు స్వస్థితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఎఇఒ బ్రాహ్మన్నగారి శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం, లడ్డు ప్రసాదాలు అందజేశారు.

## మగ వరిసీడ్ ధాన్యం కొనుగోలు చేయాలి

### మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల పరిధిలోని రైతులు పండించిన మగ (వరి వడ్లు)వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంతోపాటు ఓడేడ్, అడవి శ్రీరాంపూర్, ఖమ్మం పల్లి, ఇప్పలపల్లి, సీతంపల్లి ,పారుపల్లి, కేషనపల్లి, పోతారం మైదంబండ, లక్కారం, మచ్చుపేట గ్రామాల రైతులు ఎక్కువశాతం ఆడ,మగ వరి సీడ్ పండించడం జరిగిందని మగవరి వడ్ల ను దళారులు తక్కువ శాతం ధరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మగ వరి ధాన్యాన్ని కొనుగోలుచేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని మాజీ ఎంపిపి కోరారు.



## నల్ల చట్టాల రద్దుకై పోరాటం తీవ్రం చేద్దాం

### అంతర్గాంలో మేడే గోడపత్రికల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో 139వ మేడే గోడపత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ మాట్లాడుతూ కార్మికవర్గాన్ని బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నల్లచట్టాల రద్దుకై పోరాటం తీవ్రం చేద్దామని పిలుపునిచ్చారు. న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న రైతులు, కార్మికులు, ప్రజలను అణిచివేతకు గురిచేస్తున్నదన్నారు. గతంలోఉన్న చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈ.నరేష్, నాయకులు ఎడ్ల రవికుమార్, కొల్లూరి మల్లేష్, బొంతు ఆనంద్, సమ్మెట తిరుపతి, రమేష్, సారయ్య, నల్ల తీగెల రమేష్, ఆలకుంట మల్లేష్, దండు కుమార్, ఆలకుంట దేవయ్య, యు.సారయ్య పాల్గొన్నారు.

## 14 నుంచి 20వరకు అగ్నిమాపక వారోత్సవాలు



**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్ :** ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం వేములవాడ పట్టణంలోని ఫైర్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, అలాగే అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలో అవగాహన కల్పించారు. లీడింగ్ ఫైర్ మాన్ బి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, అపార్ట్‌మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, ఫంక్షన్ హాల్స్, ఇండస్ట్రియల్ ఏరియాస్, తోపాటు పలు ప్రధాన కూడళ్లలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించి స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించమని తెలియజేశారు. అలాగే కేవలం అగ్ని ప్రమాద సమయాల్లోనే కాకుండా రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా సిద్ధంగా ఉండి ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అగ్నిమాపక దళ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు గాభరాపడి ధైర్యం కోల్పోకుండా జాగ్రత్తతో వ్యవహరించాలని, వెంటనే మీకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందించాలని వారు సూచించారు. అనంతరం లీడింగ్ ఫైర్‌మాన్ అగ్నిమాపక సిబ్బందిని వారి పనితీరును అభినందించారు. పలువురు కాలనీవాసులు అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం అని అగ్నిమాపక అధికారులను, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్ సాయిలు, ఫైర్‌మెన్స్ శంకర్ శేఖర్ ఉపేందర్‌రావు ప్రేమ్‌చంద్ మహేష్ భాస్కర్, కే చంద్రశేఖర్ దుర్గరాజ్, హోంగార్డ్స్ జీవన్ రెడ్డి షాదుల్లా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## బసంత్‌నగర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో మక్కన్‌సింగ్ సేవాసమితి, బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన రాజన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఉపయోగపడ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బసంత్‌నగర్ ఎస్.ఐ.స్వామితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పుస్తక ఆవిష్కరణలో బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రామగుండం :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం హైదరాబాద్‌లోని జలవిహార్ వద్ద ఈశ్వర్ 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రామగుండం పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఈశ్వర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, పలువురు నాయకులు తెలిపారు.

## మాజీ మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, తెలంగాణ హౌజింగ్ బోర్డు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్, మాజీ కార్పొరేటర్ పెంట రాజేష్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని కనకదుర్గ దేవాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు.





## ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేటకు చెందిన ఉపాధ్యాయుడు ప్రముఖ సాహితివేత్త పొర్ల వేణుగోపాలరావు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో కలం స్నేహం సాహితి సంస్థ శ్రీమాన్ గోపాల్ ఆచార్య, హరిప్రియ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఆదివారం రోజున రవీంద్రభారతిలో ప్రముఖ కవులు హాజరయ్యారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు అనే అంశంపై పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్న నేపథ్యంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటిని నిషేధించాలని పిలుపునిచ్చారు. కవి సమ్మేళనంలో కవి వేణుగోపాలరావును అతని అభిమానులు, సన్నిహితులు, కవులు, పలువురు అభినందించారు.

## రైతుకు అండగా ప్రభుత్వం

### దోపిడీకి పాల్పడ్డ వారే నీతులు చెప్తారు
### సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. తీగలగుట్టపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్, చామన్‌పల్లి, దుబ్బపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు దోపిడీకి గురయ్యారన్నారు. క్వింటాలుకు 5 నుంచి 10 కిలోలు దోచుకున్నారని, అప్పుడు దోచుకున్న వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని, రుణమాఫీ చేసి చూపించిందని, రైతు భరోసా ఇచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, మూల రవీందర్‌రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కాశెట్టి శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, కొలగాని అనిల్, కొలగాని శ్రీనివాస్, అట్టెపు వేణు, కిరణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దీకొండ శంకరయ్య, జగ్గని కనుకయ్య, సిఏ. మమత, పెద్దిగారి తిరుపతి, కాంపెల్లి కీర్తి కుమార్, గంగుల దిలీప్ పాల్గొన్నారు.

# 1962 ఉద్యోగుల వేతనాల వెతలు



**అర్థాకలితో ఉద్యోగుల కేకలు**

**- 15నెలలుగా ఫండ్ ఇవ్వని ప్రభుత్వం**

**- వచ్చే నెల సమ్మె యోచనలో ఉద్యోగులు....!**

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** ఆరోగ్యశ్రీ సేవల్లో భాగంగా 108 అంబులెన్స్ సర్వీసులు ప్రజల్లో ఎంత ప్రాచుర్యం పొందాయో అదే స్ఫూర్తితో మూగ జీవాలకు చికిత్స అందించాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 1962 సంచార పశు వైద్య సంచార వాహనాలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 100 అంబులె న్స్ లను 2017వ సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు.1962 వాహనాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందిస్తూ పాడి రైతుల మన్ననలు పొందాయి. ఒక్కో అంబులెన్స్ కు ఒక పశు వైద్య అధికారి పారావెట్ డ్రైవర్ హెల్పర్ లు ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది సిబ్బందితో సేవలు అందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వాహన సిబ్బందికి సకాలంలో జీతాలు రాక అప్పుల్లో కూరుకుపోతున్నారు. గత 15 నెలలుగా ప్రభుత్వం 1962 సంచార వాహనాలను నిర్వహిస్తున్న సంస్థకు నిధులు చెల్లించకపోవడంతో 13 నెలలుగా సంస్థ ఉద్యోగులకు సొంతంగా జీతాలు చెల్లిస్తుంది. 3 నెలలకు ఒక సారి ఒక నెల కు సంబందించి జీతాలు సంస్థ చెల్లించినా అరకొర జీతంతో పూట గడవడమే కష్టంగా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు నిలిపివేయడంతో ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంలా మారింది. ప్రభుత్వం నిధులు సకాలంలో ఇవ్వకపో యినా క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలగకుండా సేవలు అందిస్తున్నా ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లో జాప్యం చేస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు.

**అరకొర జీతాలతో ఉద్యోగుల పస్తులు :** 1962 సంచార వాహన వైద్య సేవలో సేవలు అందించే సిబ్బంది కి అరకుర వేతనాలు అందుతున్న సేవల పట్ల అంకితభావంతో పనిచేస్తూ తమ నిబద్ధతను చారుతున్నారు. అయినప్ప టికీ ప్రభుత్వం అరకొర వేతనాలు అందిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశు వైద్యానికి అందించే నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అందిస్తున్న ప్రస్తుతం పని చేస్తున్న వైద్యులకు 35 వేలు, అసిస్టెంట్ కు 14 వేలు, డ్రైవర్లకు 8 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు ల ప్రకారం పశు వైద్యునికి 56 వేలు, అసిస్టెంట్ కు 20 వేలు, డ్రైవర్ కు 18 వెల చొప్పున చెల్లించాలని నిబంధన ఉన్న అమలు చేయడం లేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సకాలంలో నిధులు విడుదల చేసి నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు విడుదల చేసి పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే ఆగస్టు నెలలో సమ్మెకు దిగుతామని ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ప్రజాపక్షం/జగిత్యాల :** సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. గ్రామీణ, నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన బాలురకు క్రమశిక్షణతో కూడిన విద్య, వసతిని ఉచితంగా అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల ప్రారంభంలో సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సమాజంలో సామాజిక సమరసత ను పెంపొందించడంలో భాగంగా ఆవాస విద్యార్థుల బంధువులు, సమాజంలోని ఇతర ప్రముఖులంతా కలిసి సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకుంటారు. ఈ వ్రతాలలో సుమారు 200 కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ లోకేష్ జీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్పదైన సనాత ధర్మాన్ని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాస వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదము గా సామూహిక భోజనం ఏర్పాటు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి లక్ష్మ ణ్, గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, డా. భీమనాతిని శంకర్,సభ్యులు లక్ష్మి రెడ్డి,సంపూర్ణ చారి,మధుకర్,కైలాసం,సురేష్,శ్రీనివాస్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# తప్పు చేసిన అధికారులు, ఇంజినీర్లపై చర్యలేవి....?

**- కలెక్టర్ ను కోరిన భగవాన్ రాజ్**

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** గత పది ఏండ్ల క్రిందనే మున్సిపల్ అనుమతులు లేకుండానే మూడు అంతస్తుల భవనం నిర్మించారని, అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన భవనానికి 2025 సం మార్చి 1 న కొత్తగా నిర్మాణం కోసం అనుమతులు ఇచ్చివ్ ఎల్.టి.పి స్మరన్, మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని చిగుర్ల భగవాన్ రాజ్ అనే యువకుడు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ కు శనివారం రోజున ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. గత పదేండ్ల క్రితం మునిసిపల్ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపట్టి అప్పటి నుంచి మున్సిపల్ ఆదాయాన్ని ఎగొట్టిన ఏనుగుల రాజమల్లయ్య పై గత 30 రోజుల క్రితం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికి మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై ఎందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రభుత్వాన్నీ మరియు పోలీసులను తప్పుదోవ పట్టించి ఈ భ వనాన్ని పిల్లర్లు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమి ంచి అక్రమంగా నిర్మించిన ఏనుగుల రాజమల్ల య్యతో పాటుఅక్రమ నిర్మాణానికి సహకరించిన ఎల్.టి.పి (ఇంజనీర్) స్మరన్ పై ఎలాంటి లీగల్ యాక్షన్ తీసుకోలేదని, ఆ ప్రయివేట్ ఇంజనీర్ స్మరన్ ఆధ్వర్యంలో ఇలాంటి అనధికార నిర్మాణ అనుమతులు ఎన్నో ఇప్పించడానికి సహకరిస్తున్నా డని టిపివో శ్రీనివాస్, టిపిఎస్ ప్రవీణ్, మునిసిపల్ ఆర్.వో, అప్పటి కమిషనర్ చిరంజీవి, అప్పటి కౌన్సిలర్ లపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని భగవాన్ రాజ్ కలెక్టర్ ను కోరారు.



## నిజాయతీకి నిదర్శనంగా ఆర్టీసీ కండక్టర్ శ్యామల



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలోని నిర్మల్ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కండక్టర్ శ్యామల తన నిజాయతీతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. గుగ్గిల మనోజ్ఞ అనే ప్రయాణికురాలు తన పర్సును టిఎస్ 18 టి 4456 నంబర్ ఉన్న బస్సులో మర్చిపోయారు. ఆ బస్సును డిపోలో అప్పగించే సమయంలో శ్యామలకి పర్సు కనిపించింది. దీనిని శ్యామల వెంటనే డిపో క్లర్క్‌కు అప్పగించగా, అందులో రూ.2000 నగదు, చెవికమ్మలు ఉన్నట్లు గుర్తించారు. ప్రయాణికురాలిని డిపోకు పిలిపించి, క్లర్క్ ఎన్.ఆర్. శేఖర్ వారి చేతులమీదుగా పర్సును అప్పజెప్పారు. కండక్టర్ శ్యామల నిజాయతీని చూసి అధికారులు, సిబ్బంది ఆమెను అభినందించారు. శ్యామల చేసిన ఈ మంచి పని మన సమాజానికి మంచి ఉదాహరణగా నిలిచిందనీ పలువురు ప్రశంసించారు.

## సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం / ధర్మపురి :** సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ అరోగ్యం పొందవచ్చని అంగన్వాడీ సూపర్‌వైజర్ కుసుమ చెప్పారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని అంగన్వాడీ 2 కేంద్రంలో శనివారం గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం గూర్చి అవగాహన కల్పించారు. వేసవిలో మాంసాహారానికి బదులు ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకున్నట్లయితే పోషకాహారం లోపాలని అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బేర మరియ, సహాయకురాలు లక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయలు లత, విద్యార్థులు, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం

**- జగిత్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ముస్కు జైపాల్ రెడ్డి**



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం రోజున టీచర్స్ క్రికెట్ లీగ్ (టిసిఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ముస్కు జైపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006 సంవత్సరం నుండి ప్రతి సెలవు రోజున, గడిచిన 19 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న టీచర్స్, పోలీస్, డాక్టర్స్ అందరూ కలిసి ఒక స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ ఆడడం అభినందనీయమని, ఆటలు శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించడంతో పాటు, స్నేహభావం పెంపోందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోగ రమేష్, మేనేజర్ బోయిన సురేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, నాలుగు టీంల కెప్టెన్లు అయిల రఘుపతి, రాచమల్ల మహేష్, వుటూరి హరీష్, తుల సంజీవ్, సభ్యులు కె.గంగారెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్, రవి, భాస్కర్, కృష్ణారెడ్డి, గంగాధర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ పేరుతో ఊరించే ఉచ్చు!

(మొదటిపేజీ తరువాయి)

మచ్చుకు కూడ కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు..

గతంలో ఎన్నోసార్లు కల్తీ ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగడంతో ఈ దందా రోజురోజుకూ పెరిగిపోతోంది. మంచిర్యాల ప్రజల్లో ఈ కల్తీ ఆహార వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆహార భద్రత విషయంలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై వారు మండిపడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ కొట్లపై విస్తృత తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని శిక్షించాలని వారు కోరుతున్నారు. పాలకులు, అధికారులు ఈ విషయంపై తక్షణమే దృష్టి సారించి మంచిర్యాల జిల్లా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తక్షణ చర్యలే శరణ్యం అనే విధంగా పరిస్థితి నెలకొంది. ప్రజలు నిత్యం ఆహార కల్తీ వల్ల ఆసుపత్రుల పాలవుతున్న సంఘటనలు లెక్కలేవు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీ ఆహారం, పరిశుభ్రత పాటించని హోటళ్ళు, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రామకృష్ణాపూర్‌లో చైన్ స్నాచింగ్ కేసు ఛేదింపు

## నిందితుడి అరెస్ట్, సొత్తు రికవరీ



**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో ఆదివారం తెల్లవారుజామున జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. గుర్తు తెలియని దుండగుడు బుర్ర రాజేంద్రప్రసాద్ ఇంటి కిటికీ పక్కన ఉంచిన మొబైల్ ఫోన్‌ను, అదేవిధంగా ఎదురింట్లో నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య మెడలోని మూడు తులాల పుస్తెలతాడును అపహరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో సిసిఎస్ పోలీసుల సహకారంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడి ఆచూకీని గుర్తించారు. పోలీసులకు ఉన్న సమాచారం ప్రకారం, ఈ చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి గోదావరిఖని కాకతీయ కాలనీకి చెందిన గుంజ ఇమాన్యుల్ (23) అని తేలింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ముఖ్యమైన ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, సింగరేణి ఏరియా హాస్పిటల్ చౌరస్తా వద్ద బైక్‌పై వెళ్తున్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడిని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ నిందితుడు గుంజ ఇమాన్యుల్ జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడు అని తెలిపారు. ఇతనిపై గతంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కూడా దొంగతనం కేసు నమోదై ఉందని వెల్లడించారు. ఈ రెండు కేసులను ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ ప్రవీణ్, క్రైమ్ టీమ్ సిబ్బంది జంగు, రాకేష్, మహేష్, వెంకటేశ్, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, సతీష్‌లను ఏసిపి అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, కాశిపేట ఎస్ఐ ప్రవీణ్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు, శ్రీనివాస్, సతీష్, కాసిపేట కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్షలో విద్యార్థులు విజయం సాధించాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజెపి బాలురు పాఠశాలలో నిర్వహించు ఎంజెపి పాఠశాలల 6వ,7 వ,8వ,9వ తరగతి బ్యాక్ లాగ్ ఖాళీలకోసం ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని లోకల్ బాడీ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు,జిల్లా బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్‌లతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో విజయం సాధించి,పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వినియోగించుకోవాలి అని అన్నారు.ఎంజెపి పాఠశాలలోని బ్యాక్ లాగ్ ఖాళీలతో భర్తీ చేయుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి,ఏర్పాట్లను పరిశీలించారు.ఎంతమంది పరీక్ష రాస్తున్నారు.ఎన్ని రూమ్ లు కేటాయించారు.సీటింగ్ ఆరెంజ్మెంట్ ఎలా చేశారు.ఎంత మంది ఇన్విజిలేటర్ లు ఉన్నారు.మొదలగు వివరాలు అక్కడి సిఎస్,డిఓ లను అడిగి తెలుసుకున్నారు.పరీక్షను ఎలాంటి పొరపాటు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఓ గీత,జిల్లా విద్యాశాఖ ఫైనాన్స్ మరియు అకౌంట్స్ అధికారి వై వి.రమణ రెడ్డి,జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త జీ.లింబాద్రి పరీక్ష కేంద్రం సిఎస్ దశరథ్ లు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువత..!

## నిద్ర మత్తులో పోలీసులు..తనిఖీలు నామ మాత్రమే..!

### మత్తులో ప్రాణాలు తీసుకుంటున్న యువత...





**ప్రజాపక్షం/నేరడిగొండ:**జిల్లా వ్యాప్తంగా గంజాయి మత్తు రోజురోజుకు పెట్టరేగుతుంది.ఎంజాయ్ మత్తుతోపాటు గుడుంబాను అలవాటు పడి యువత ప్రాణాలు తీసుకుంటున్న సందార్భాలు లేకపోలేదు.గుట్టు నప్పుడు కాకుండా కిరాణా షాపులలో కూడా అమ్ముతున్నట్లు తెలుస్తోంది.తనిఖీలు చేయాల్సిన పోలీసులు మామూలు మత్తులో జోగుతూ,మూడు పువ్వులు ఆరు కాయలుగా మారుతుందని చెప్పాలి.మొన్న నేరడిగొండ మండలంలో గత నెల రోజుల నుండి ఎటు చూసినా గంజాయి దొరకడం చూస్తుంటే యువత గంజాయి కి ఎంత అలవాటు పడ్డారో ఇట్టే అర్థమవుతుందని ఇప్పటి వరకు పోలీసులు చేదించిన గంజాయి కేసులను చూస్తే మండలంలో ఎంత అలవాటు పడ్డారో అర్థమవుతుంది.అరికట్టాల్సిన వారు నిద్రమత్తులో ఉండడం యువతను పేడతో పట్టిస్తుంది.జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు మండలంలోని గంజాయి నిర్మూలనకు స్మగ్లర్లపై నిరంతరం పోలీస్ ఫోకస్ పెట్టడం వల్ల గంజాయి అమ్మేవాళ్లు కొనేవాళ్లు వాడే వాళ్లపై కేసుల నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.కొరటికల్లో గంజాయి మొక్కలు స్వాధీన పరుచుకున్నారు,రోల్ మామడలో ఒకరు,స్థానిక దాబాల వద్ద ఇద్దరిని,కుంటాల ఎక్స్ రోడ్డుకు వెళ్లే దారిలో ఒకరిని,ఇలా రోజుకు ఒకరు ఇద్దరు చొప్పున దొరకడం చూస్తే అర్థమవుతుంది...ఇంత వరకు బాగానే ఉన్నా ఆయా గ్రామాలలోని పెద్దలు మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారులు యువతకు అవగాహన కల్పించడంలో వెనుకబడ్డారని తరచూ కేసులు నమోదు చేస్తూ యువత జీవితాలను మళ్లీ ఇతర నేరాల వైపు మళ్లే విధంగా చేస్తున్నారని అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా కావలసిన మార్గ నిర్దేశం చేయాలని అంటున్నారు.

# సిఎం, ఎంపి, ఎంఎల్ఏ చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/చెన్నూరు :** చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామంలో కాంగ్రెస్ సేవాదళ్ బృందం ఆధ్వర్యంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు, గ్రామస్తులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. సింగరేణిలో పదవీ విరమణ పొందిన కార్మికులకు 140 కోట్ల రూపాయల ప్రావిడెంట్ ఫండ్ విడుదల చేయించినందుకు ఎంపీ వంశీకృష్ణకు రిటైర్డ్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి, వారి తరఫున గళమెత్తిన ఏకైక నాయకుడు గడ్డం వంశీకృష్ణనే అని హర్షం వ్యక్తం చేస్తూ, వారి కృషిని మరువలేమని రిటైర్డ్ కార్మికులు పేర్కొన్నారు.

# విద్యా సామగ్రి అందజేత



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని వెరైటీ షాఫ్ ప్రతినిధి గోవింద్ భరద్వాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కేల్స్, ఎరేజర్లు, పలకలు, గొడుగులు, నాలుగు ఫీట్ల వెడల్పు 6 ఫీట్ల పొడవు గల నోటీస్ బోర్డుతో పాటు ఇతర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ భరద్వాజ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి విద్యార్థుల సౌకర్యార్థం తమ వంతుగా విద్యాసామాగ్రి అందజేయడం సంతోషంగా ఉందన్నారు. చదువే అన్నింటికి మూలమని, చదువు పై శ్రద్ధ పెట్టి పట్టుదలతో చదుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యా సామాగ్రి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యాసామాగ్రి అందజేసిన వెరైటీ షాప్ వారికి ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుగు విలాస్, పుష్పలత, సత్యనారాయణ పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ

## సమాజంలో ధనిక, పేద అంతరాన్ని తొలగించింది: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని దేశంలోనే మ రెక్కడ ఈ తరహా కార్యక్రమం అమలు చేయడం లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని దూరం చేసిందని అభిప్రాయపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్‌లోని దుబ్బ అభయహస్తం కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో గడుగు గంగాధర్, కేశ వేణు, అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పార్థసారథి పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ త్రినేత్ర శివాలయంలో ప్రత్యేక పూజలు

ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని త్రినేత్ర శివాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్, ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్ళపల్లి ఆనంద్ శివాలయంలో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుళ్ళపల్లి ఆనంద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రపంచంలోనే ఒక విజన్ కలిగిన నాయకుడని, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పేరుగు ఆత్మరామ్, దేవేందర్, శ్రీనివాస్, రామచందర్, సంజీవ్, వాసు, మక్బూల్, శంకర్, వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భాషా పండితులకు పదోన్నతులు కల్పిస్తాం




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : భాషా పండితులకు పదోన్నతులు కల్పిస్తామని రాష్ట్ర బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్అలీ అన్నారు. ఆదివారం నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో దశాబ్ధ కాలం తర్వాత 8వేల పైచిలుకు భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎండి.జమీలుల్లా ప్రధాన కార్యదర్శి కెవి.రమణ చారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రభుత్వ సహాలదారులు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, తాహెర్‌బిన హందాన్, అబ్దుల్లా, అశోక్ పాల్గొనగా షబ్బీర్ అలీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో పదేళ్లు సాగిన కుటుంబ పాలనను ప్రజలు చిత్తుగా ఓడించారని, ప నులు చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి మట్టం కట్టారన్నారు. కా ర్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, రత్నాకర్, నగేష్‌రె డ్డి, కాంతి కృష్ణ, రమణాచారి, బిక్షపతి, శర్మ, లక్ష్మీ నారాయణ, ప్రసాద్, నాగమణి, దేవేందర్, హుస్సేన్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో

# ప్రతిభ చాటిన కాకతీయ విద్యార్థులు




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి ః అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో నగరంలోని కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా లక్ష్మీ మేఘన (9వ తరగతి) డ్రాయింగ్ పోటీల్లో వైభవి (7వ తరగతి) నిలువగా విద్యార్థులకు సీపీ సాయిచైతన్య మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రామోజీరావు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్‌ప్రిన్సిపాల్ దిగంబర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎథిక్ అకాడమీ పాఠశాల వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జన్మభూమి నగర్‌లో గల ఎథిక్ అకాడమీ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఏ డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, వేదం స్కూల్స్ భైంసా అధినేత డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే పాఠశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లలు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ రెడ్డి, డైరెక్టర్ చరణ్ రెడ్డి, ప్రముఖ వైద్యులు ముకేష్ గౌడ్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగరు సుధాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ వేడుకను విజయవంతం చేయడానికి కృషి చేశారు.

# కొమురం భీం జిల్లాలో భగ్గుమంటున్న భానుడు

43.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** కొమురం భీం జిల్లాలో ఎండలు తీవ్రస్థా యిలో ఉన్నాయి. భానుడి ప్రతాపంతో ప్రజలు పనుల నిమిత్తం బయటకు రావడానికి సైతం జంకుతున్నారు. దీంతో రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండ వేడిమికి మార్కెట్లు కూడా వెలవెలబోతున్నాయి. గడిచిన 24 గంటల్లో జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌లో అత్యధికంగా 43.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని అధికారులు తెలిపారు. ఇతర ప్రాంతాల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తిర్యాణి, కెరామెరిలో 43.6 డిగ్రీలు, దహేగాం, కౌటాలలో 43.5 డిగ్రీలు, రెబ్బెన్‌లో 43.4 డిగ్రీలు, సిర్పూర్‌లో 43.2 డి గ్రీలు, వాంకిడిలో 43.1 డిగ్రీలు, జైనూర్‌లో 42.8 డిగ్రీలు, కాగజ్నగర్‌లో 42.6 డిగ్రీలు, చింతలమానేపల్లిలో 42.1 డిగ్రీలు, పెంచికల్‌పేట్‌లో 41.7 డిగ్రీలు, సిర్పూర్ (యూ)లో 41.4 డిగ్రీలు, లింగాపూర్‌లో 41.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# సిఎంఆర్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / మాక్లూర్ :** మాక్లూర్ మండల కేంద్రంలోని చిక్లి గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశానుసారంగా లబ్దిదారులు సుగుణ రూ. 1250, లేడా సుమన్ రూ. 14 వేల 500, పుష్పా రూ. 25 వేల 500 సిఎంఆర్ చెక్కులను గ్రామ బిజెపి పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ కార్యకర్తలకు, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండేనాయకుడు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎప్పుడు ముందుండే నాయకుడు పైడి రాకేష్ రెడ్డి అని తెలిపారు. పేద ప్రజలకు ఆపద వచ్చిందంటే ఆదుకునే మనసున్న ప్రజా నాయకుడు రాకేష్ రెడ్డి అని అన్నారు. లబ్దిదారులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు దేవేందర్, శేఖర్, శ్రీధర్, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక..

మూడవ సారి ఎన్టీఆర్ మార్గ్ అధ్యక్షునిగా గంగాధర్,

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఎన్టీఆర్ మార్గ్ డెవలప్మెంట్ అండ్ వెలేఫర్ సోసైటి నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం ప్రియదర్శిని నగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించడం జరిగింది.ఈప ఎన్నికకు ఎన్నికల అధికారిగా మారెడ్డి,శ్రీనివాస్,గోండ శంకర్ తోడిశెట్టి పరమేశ్వర్ లు ఉన్నారు.మూడువసారి కాలనీ కమిటీ అధ్యక్షులుగా భూసారపు గంగాధర్ ఎన్నికైనట్లు ప్రకటించారు.ప్రధాన కార్యదర్శిగా శివరాం వెంకటేష్,కోశాధికారిగా చిటిమల సదయ్య,ఉపాధ్యక్షలుగా ద్యాగ లక్ష్మీ రాజు,జాయింట్ సెక్రెటరీగా సాయినాథ్ లు ఎన్నికయ్యారు.



# ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వం

ప్రభుత్వ సలహాదారు, ఎస్‌సి ఎస్‌టి మైనార్టీ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ అలీ షబ్బీర్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**ఎట్టి పరిస్తితుల్లో వక్ఫ్ బిల్లును అమలు కానివ్వం, చట్ట ప్రకారం కోర్టు ద్వారా దాన్ని అడ్డుకుంటాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎస్‌సి ఎస్‌టి మైనార్టీ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం సాయంత్రం వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకంగా నిజామాబాద్ పట్టణంలో వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకొని ముస్లిం మైనార్టీ సమాజాన్ని బలహీన పరిచేలా కుట్ర పన్నుతుందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు చట్టం సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో సొంత ఖర్చులతో పిటిషన్ దాఖలు చేశానన్నారు. వక్ఫ్ బిల్లు చట్టం చట్టబద్దతపై సుప్రీం కోర్టులో విచారణ మొదలుపెట్టింది. కేంద్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తూ వివరణ కోరిందన్నారు. ఈ కేసును వాదిస్తున్న కపిల్ సిబాల్, సల్మాన్ ఖుర్షీద్ బృందం వక్ఫ్ సవరణ చట్టం 2025 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్తానం ఏప్రిల్ 16వ తేదీ బుధవారం ధర్మాసనం విచారణను సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టిందన్నారు. విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంది. మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని మా సీనియర్ న్యాయవాదుల బృందం వాదనలు వినిపించారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమే అవుతుందన్నారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీం కోర్టుకు తెలిపామన్నారు. చట్టం ప్రకారం అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని, ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందన్నారు. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని, ఇది రాజ్యాంగ విరుద్దమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని, సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చని, ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు. భారత అత్యున్నత న్యాయస్తానం సుప్రీం కోర్టుపై మాకు పూర్తిస్తాయి నమ్మకం ఉందని తప్పకుండా మనకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ముస్లిం పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

